అడల్ట్స్ ఓన్లీ కథ

# ప్రణయవల్లరి

'స్నిగ్ధ'

రాత్రి పదకొండు దాటుతోంది. నగరమంతా నిద్రకు ఒరుగుతోంది. ప్రకృతి నిశ్శబ్దంలోకి ఇమిడిపోతోంది. అక్కడక్కడా మదనుడి లీలలకు తల ఒగ్గిన జంటల దరహాసాల సడి లీలగా వినబడుతోంది. మలుగుతున్న దీపాల కాంతిని కిటికీలోంచి చూస్తూ మరోసారి నిట్టూర్చింది వల్లరి. అసంకల్పితంగా వాలిపోతోన్న కనెప్పల్ని బలవంతంగా తెరచి గడియారం వంక చూసింది.

'ఎక్కడుంటారింతసేపూ? ఇంటికెందుకు తొరగా రారు?' బాధగా అనుకుంది.

ఫోన్ చేద్దామా అనిపించింది. మళ్లీ అతని కోపం గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానేసింది.

'ఏం? ఎక్కడికైనా పారిపోతానా? ఇంటికి రావాలని నాకు తెలియదా! నా పనులు నాకుంటాయి. వెంటబడి విసిగిస్తే నాకు చాలా చిరాకు' ప్రణయ్ కళ్లల్లో కనిపించే కోపం ఆమెని భయపెట్టింది.


ఓ వైపు ఆకలి, మరోవైపు నిద్ర. మనసంతా ఇంకా ఇల్లు చేరని భర్త మీద. ఎందుకిలా అవుతోంది? కొత్తగా పెళ్ళయిన వాళ్లకి రాత్రీ పగలూ తేడా వుండదంటారు. ఎప్పుడెప్పుడు ఒకరిలో ఒకరు లీనమౌదామా అన్న తపన మరోచోట నిలవనీయదు. ఔను! తను అక్కని చూళ్లేదూ!

'లాహిరీ! లాహిరీ!' అంటూ వెంటబడే రోహిత్ బావని, 'ఎప్పుడూ అదే పనా! ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు? కొంగున కట్టేసుకుందనుకోరూ!' విసుక్కున్న అక్కని హత్తుకుంటూ.

'అనుకోనీ! నా సొత్తును నేను హత్తుకుంటాను. జాగ్రత్తగా దాచుకుంటాను. ఎవరి సొమ్మేం పోయిందట?' గుసగుసలాడే బావ.

వాళ్ళ కిలకిలల్ని చూసి తృప్తిగా నవ్వుకునే అమ్మానాన్నల్ని చూసినపుడు తనకర్థమయింది పెళ్ళంటే అదే అని. ఒకరి కోసం ఒకరుగా, ఒకరిలో ఒకరుగా బ్రతకడం అని. కానీ తన బ్రతుకేంటి ఇలా అయింది?

వల్లరి కళ్ళల్లోంచి ముత్యాలు రాలాయి.



దిగులుగా చల్లారిపోయిన వంట వంక ఓసారి చూసి బల్లమీద తలవాల్చింది.

మాగన్నుగా నిద్ర.

ఆ నిద్రలోనే బాజాభజంత్రీల మధ్య పూలరథం లాంటి వేదిక మీద జరిగిన తన పెళ్లి. కల లాంటి నిజం. నిజం లాంటి కల.

మామయ్య బుట్టలో తననుంచి పీటలమీదికి తీసుకొస్తుంటే ఆశగా తెరచాటు నుండి చూస్తున్న ప్రణయ్, తలంబ్రాలవేళ తనని కవ్వించి, నవ్వించిన అతని అల్లరి. తాళి కడుతున్నప్పుడు ఎవరూ చూడకుండా చక్కిలిగింతలు పెట్టిన చిలిపితనం. తాకీతాకనట్లు తన నడుముమీద అతని వేళ్ళ కదలిక. ఉంగరాన్ని తీస్తున్నట్లే నటిస్తూ తన చేతిని అతని చేతిలో బంధించి 'నువ్వు నా సొంతం'

అని స్పర్శలోనే చెప్పిన వైనం. ఏమైందా వలపు? ఎందుకిలా తనునుండి పారిపోతున్నాడు ప్రణయ్?

మొదటి రాత్రి తనకింకా గుర్తుంది.

ఆకాశంలోని తెల్లని మేఘం నేల జారినట్లుంది తను. విరిసీవిరియని పూవుల గుత్తిలా గుప్పుమంటున్న తన సౌందర్యం తనకే ఈర్ష్య కలిగించింది. చెప్పలేని భావాలేవో మనసులో ఊసులాడసాగాయి. పూలపాన్పు మీద తనకోసం నిరీక్షిస్తున్న ప్రణయ్‌ని చూడగానే బిడియం కమ్ముకొచ్చి అడుగే ముందుకు పడలేదు. తనని బాహువుల మధ్య బంధించి దగ్గరికి తీసుకున్న ప్రణయ్, ఎందుకో దూరం జరిగాడు. ఏమయిందో ఏమో తనని నఖశిఖ పర్యంతం ఓసారి చూసి ''వల్లరీ! అయామ్ సారీ! తలనొప్పిగా వుంది. లైట్ తీసెయ్'' అంటూ అటు తిరిగి పడుకున్నాడు.

అంతే! ఆరోజు నుంచి ఈ రోజు వరకూ అదే ధోరణి.

ఈ ఆరునెలల్లో ఒక్కసారి కూడా తనని దగ్గరికి రానీయలేదు. మకరందాన్ని గ్రోలమని బతిమిలాడే ప్రఫుల్ల పుష్పంలా తను అతన్ని ఎన్ని రకాలుగానో వేడుకుంది. కారణం చెప్పమని ఏడ్చింది. ఊహూ! ''నీలో ఏ లోపం లేదు. నాకే ఎందుకో మూడ్ రావట్లేదు'' అదే అతని సమాధానం.

వెన్నెల రాత్రులు ఏడుస్తూ వెళ్లిపోతున్నాయి. అతన్ని అలరించడం కోసం రోజూ తను కొత్తగా తయారవుతోంది. కొత్త ఫ్యాషన్స్‌ని ఆశ్రయించింది. కొత్త వంటలు నేర్చుకొని వడ్డిస్తోంది. ఇంటిని అద్దంలా వుంచుతోంది. రొమాంటిక్ మెసేజ్‌లు అతని సెల్‌కి పంపుతోంది. తనంత తానుగా అతన్ని హత్తుకుపోతోంది.

కానీ ఏం లాభం? ఈ శ్రమ అంతా అడవి కాచిన వెన్నెలే! పగలంతా పౌరుషమున్న పురుషుడే! రాత్రయితే మాత్రం అంతటి మగాడు మైనంకన్నా మెత్తన. అనుభూతులు కరువైన రాతి బొమ్మ.

ఎడారిపాలైన యవ్వనాన్ని తల్చుకుంటే ఆమెకి బ్రతుకు మీదే విరక్తి కలుగుతోంది. పెద్దలెవ్వరికీ తను ఈ విషయం తెలియజేయతల్చుకోలేదు. తన దురదృష్టానికి వాళ్లెందుకు బాధించాలి? వాళ్ళనైనా కూతురు సుఖంగా వుందని భ్రమించనీ!

కాలింగ్ బెల్ మోతతో చివ్వున లేచింది వల్లరి.

అలసిన ముఖంతో, రేగిన జుత్తుతో వున్నాడు ప్రణయ్.

''ఇంకా నిద్రపోలేదా? చెప్పాను కదా ఎదురు చూడొద్దని. ఫో! పోయి పడుకో!'' షూ లేసులు విప్పుకుంటూ అన్నాడు.

''నిద్ర తప్ప ఇంకేం మిగిలింది నాకు?''

''అందుకే మీ ఇంటికెళ్లిపో! నీ దారి నీది, నా దారి నాది''

''మరి పెళ్లెందుకు చేసుకున్నట్లు? ఓ ముద్దు మురిపెం లేనివాళ్లు నా గొంతెందుకు కోశారు?'' ఆమె గొంతులో జీర.

''అయిందేదో అయిపోయింది. మర్చిపో! అలిసిపోయి వున్నాను. విసిగించకు. నా నుంచి ఏదీ ఆశించకు. నాకు మూడ్ రావడం లేదు. అంతే!''

''అలా అయితే డాక్టర్ దగ్గర కెళ్దాం పదండి. నేను మన బంధువులెవ్వరికీ చెప్పను. ప్లీజ్! నా మాట వినండి''

''అంటే! నేను నపుంసకుణ్నని నీ వుద్దేశ్యం! మగాణ్ణి కాదనా!''

''అవునని మీరు నిరూపించండి మరి'' మొండిగా అంది వల్లరి.

ఏం మాట్లాడాలో తోచలేదు ప్రణయ్‌కి. తల దించుకుని బెడ్ రూంలోకి నడిచాడు.

ఆకలి కడుపులతోనే ఇద్దరూ పడుకుండిపోయారు. అశక్తతతో ప్రణయ్, ఆరిపోయిన ఆశలతో వల్లరి ఇరువురికీ నిద్రలేదు రాత్రంతా.

మరో వారంలో ఉగాది. అటు అత్తగారింటి నుంచీ, ఇటు తల్లిగారింటి నుంచీ కూడా పండక్కిరమ్మని పిలుపులు వచ్చినా తన వైభోగం ఎక్కడ నోరుజారి బైట పడేస్కుంటానో అన్న భయంతో 'మొదటి పండగ మా ఇంట్లోనే చేసుకుంటాం' అని తాము రావట్లేదని ఖచ్చితంగా చెప్పేసింది వల్లరి. మనసులో ఏ సంతోషం లేకపోయినా, ఇరుగుపొరుగు వాళ్ల కోసమయినా పండుగ ఏర్పాట్లు చేయాలి కదా అనుకొని ఇల్లు కడగడాలు, సర్దడాలు, పిండి వంటలు తయారుచేయడాలు మొదలుపెట్టింది.


ప్రణయ్‌కి భోజనం పెట్టి పంపి, పాతచీర కట్టుకుని తలకి తువ్వాలు చుట్టి బూజుకర్ర తీసుకుని ఇల్లు దులపడం మొదలుపెట్టింది వల్లరి. అప్పటికే అలమరాల్లో బొమ్మలు సర్దడం, శుభ్రం చేయడం అయిపోయింది. పనికిరాని సామానంతా వెతికి వెతికి మరీ తీసి పెరట్లో కుప్పపోసింది. ఇంట్లో ఫర్నిచర్‌ని అటుదిటు, ఇటుదటు జరిపి శుభ్రం చేసింది. ఇక బూజులు దులిపి, ఆ తర్వాత ఇల్లు కడుక్కోవడమే తరువాయి.

'అప్పుడే పన్నెండయింది. ఇంకా పని తెమల్లేదు. బోలెడు పనుంది. రేపే ఉగాది. బొబ్బట్లు, జంతికలు చెయ్యద్దూ! ఈ బూజుపని తొరగా తెమిల్తే బాగుండు' అనుకుంటూ కుర్చీ ఎక్కి ఇంటిపై కప్పు మూలమూలల్లో దులుపుతోంది వల్లరి. చందన గంధం రంగులో వున్న ఆమె

## పర్సనాలిటీ కోసం...

**ఈమధ్య టాలీవుడ్‌లో బాగా బిజీ అయిపోయింది. ఈ బిజీ పుణ్యమాని లావు కూడా అయిపోతోంది. ఎలాగంటారా? తను రెగ్యులర్‌గా చేసే 'యోగా'కి కూడా టైం దొరక్కపోవడంతో ఆమె పర్సనాలిటీలో మార్పు వచ్చేస్తోంది. ఆ సంగతి తాజాగా 'లక్ష్యం' సినిమా చూసిన వాళ్లకి తెలిసిపోతుంది. రెగ్యులర్‌గా యోగా చేయడం వల్ల కుదురైన చక్కటి పర్సనాలిటీ వుంటుందని నిన్నటి వరకూ నిరూపించిన అనుష్క ఇప్పుడు యోగా మానేస్తే ఎలా తయారవుతామనేది కూడా చెప్పకనే చెప్పినట్టవుతోంది. అందుకనే తక్షణం మెడికల్ ట్రీట్‌మెంట్ ద్వారా స్లిమ్‌గా మారేందుకు తగిన ప్రయత్నాలు చేస్తోందిట అనుష్క.**






శరీరం మీంచి చెమటలు దిగకారుతున్నాయి. మోకాళ్లదాకా పైకెత్తి కట్టి, బొడ్లో దోపిన కుచ్చెళ్ళ మధ్య నుండి ఆమె నాభి తొంగి చూస్తోంది. పనిలో పడిన వల్లరికి పైట స్థాన భ్రంశం చెంది పూర్ణకుంభాల నడుమకు చేరిన వైనం తెలియనేలేదు. చెమటతో తడిసిన నుదుటి తిలకం దానిమ్మ మొగ్గలాంటి ఆమె ముక్కుకొస మీదినుంచి చుక్కలుగా నేలకారుతోంది. ఆమె కదలికలకి శృతిలయల్లా కాలిగజ్జెలు, చేతి గాజులు సవ్వడి చేస్తున్నాయి.

పనిలో పడిన వల్లరికి ఎవరో గేటు తీసుకుని ఇంట్లోకి వచ్చిన వైనం తెలియనే లేదు. ఇంట్లో ఓ ముఖ్యమైన ఫైల్ మరిచిపోయిన ప్రణయ్ ఆఫీసునుండి ఇంటికి వచ్చాడు. వచ్చీరాగానే అతనికి అగుపించిన దృశ్యం ఇది. స్వేదం నిండిన తడి శరీరంతో, రేగిన కేశపాశంతో, నలిగిన చీరతో ఎంతో కొత్తగా అనిపించిందతనికి వల్లరి. ఇన్నాళ్ళూ లేని ఉద్రేకమేదో ఉప్పెనలా కమ్మేసింది ప్రణయ్‌ని.

అమాంతం కుర్చీమీద నిల్చుని వున్న వల్లరి నడుముని చుట్టేశాడు ప్రణయ్.

కెవ్వుమని అరిచింది వల్లరి భయంతో.

"ఎవరు? ఎవరు? వదులు. వదులు నన్ను" గిలగిలా తన్నుకుంటూ ఆ బాహుబంధంలోంచి విడివడి తల దించి చూసింది.

"ఆఁ! మీరా! ఎప్పుడు? ఎప్పుడొచ్చారు" సంభ్రమంగా అడిగింది అతన్నుండి విడిపోవడానికి ప్రయత్నిస్తూ.

"ష్! అల్లరి చెయ్యకు" ఆమె పెదవుల్ని తన పెదవుల్తో మూసేస్తూ తమకంగా అన్నాడు ప్రణయ్.

"ఛ! ఇదేంటి? చూడండి ఎంత గలీజుగా వున్నానో? ఒళ్ళంతా చెమట, బూజు, దుమ్ము, ధూళి. ఒక్కసారి వదలండి. స్నానం చేసొస్తా! ప్లీజ్" పెనవేసుకుపోతున్న అతన్ని శాయశక్తులా వారిస్తూ అంది వల్లరి. భర్త ఆరాటం ఆమెకి ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కూడా కలిగిస్తోంది.

"ఊహు! ఇలాగే కావాలి. ఇప్పుడే!" అతని ఉచ్ఛ్వాస నిశ్వాసల వేడికి వల్లరి శరీరం కమిలిపోతోంది. తట్టుకోలేని అతని ఆరాటానికి ఆమె స్త్రీత్వం కరిగిపోతోంది.

"ప్లీజ్ వీధి తలుపులన్నా వేసి రానీండి" ఒక్కవుదుటున అతన్ని ప్రక్కకి నెట్టి తలుపులు గడియ వేసింది వల్లరి. అతని చేతుల్లో మిగిలిపోయిన ఆమె చీర ఆసాంతం ప్రక్కకి తొలిగింది.

అరక్షణంలో చీరకి తోడుగా మిగిలిన దుస్తులు కూడా చోద్యం చూస్తూ ప్రక్కన కుప్పగా పడ్డాయి.

అజంతా శిల్పంలా వున్న వల్లరి దేహం మీద ప్రణయ్ పెదవి కాటు పడని చోటే లేదు. ఆరు నెలలుగా కట్టేసి వుంచిన గుర్రానికీరోజు స్వేచ్ఛ దొరికినట్లు అయింది. విచ్చలవిడిగా పరుగెత్తుతూన్న అతని ఆవేశానికి అచ్చెరువొందుతూనే తొలి అనుభూతికి తల ఒగ్గుతోంది వల్లరి. ప్రేమ తుఫాను ఉధృతంగా ఇద్దర్నీ ఉర్రూతలూగిస్తోంది.

గంటలు గడిచిపోయాయి నిమిషాల్లా. అలసిపోయిన శరీరాల్లో సంతృప్తి పడిన మనసులు ప్రశాంతంగా చిరునవ్వులు రువ్వుతున్నాయి.

"ఇన్నాళ్ళూ ఏమయిందమ్మా ఈ ఆవేశం? ఎక్కడికి పోయింది ఈ ఆరాటం?" ప్రణయ్ నుదిటిమీద ముద్దిస్తూ అడిగింది వల్లరి.

"ఏమో! నాకే ఆశ్చర్యంగా వుంది. నేను నేనేనా అనిపిస్తోంది" పాలపుంతలో పయనిస్తున్నట్లుంది అతనికి.

"నిజానికి ఈ ఉగాది వెళ్లిపోగానే, నేను నా పుట్టింటికెళ్లిపోదామనుకున్నాను. నా మీద మనసులేదేమో, మిమ్మల్నెందుకు బాధించడం అనుకుని నా దారిని నేను ఏ ఉద్యోగమో చేసుకుని బ్రతుకు వెళ్లదీద్దామనుకున్నాను" అతని విశాలమైన వక్షస్థలం మీద సేద తీరుతూ అంది వల్లరి.

"మరి నేనేం చేసేవాడినో తెలుసా! నువ్వు నన్నొదిలిన రోజు రాత్రికే, ఇదిగో.. ఇలా.." ఉరి వేసుకుంటున్న భంగిమను ప్రదర్శించాడు ప్రణయ్.

"ష్! అలా అనకండి! ప్లీజ్! ఇంతకీ ఈ ఆవేశానికి కారణం?"

"చెప్పమంటావా! ఏమీ అనుకోవు కదూ?" ఆమె తల నిమురుతూ అడిగాడు ప్రణయ్.

అనుకోనన్నట్లు తలాడించింది వల్లరి.

"అవి నేను ఇంజనీరింగ్ చదూతున్న రోజులు. వరంగల్ దగ్గర ఓ ఊళ్ళో మా కాలేజ్. నలుగురు కుర్రాళ్ళం కలిసి ఒక గది తీసుకుని వుండేవాళ్ళం. అది మూడో సంవత్సరం అనుకుంటా! ఒక రోజు మధ్యాహ్నం క్లాసుల్లేక ఇంటికొచ్చేశాను. మా ఇంటిపక్కనే మరో పెద్ద బిల్డింగ్ కడుతున్నారు. అక్కడ పనిచేసే కొందరు జంటలు అక్కడే గుడిసెలు వేసుకుని వుండేవాళ్ళు. వాళ్లల్లో ఒక పడుచు జంట కూడా వుండేది. మగవాడు కండలు తిరిగి ఆజానుబాహువులా వుంటే, ఆ పిల్ల నల్ల కలువలా మిసమిసలాడుతూ, మా కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టించేది. ఆ ఎద సంపద పయ్యెద దాటి బైటపడ్డా, అదేదో తనది కానట్లు తిరిగేది. ఆమె బాహుమూలల్లో చెమట చేరి పరువాల్ని దాచలేని రవికని మరింత బిగుతుగా మార్చేసేది. పిక్కల పైకి ఎత్తికట్టిన చీరలోంచి పసందైన పొంగులు మమ్మల్ని నలిపి నుగ్గు చేసి పారేసేవి. ఆ రోజున నేను ఇంటికొచ్చి ఏదో పనిమీద మేడమీదికెళ్లాను. అక్కడినుంచి గుడిసెలో జరుగుతున్న వ్యవహారం మొత్తం స్పష్టంగా కనిపించింది. శ్రమకి అలవాటు పడ్డ శరీరాలు కావటం వల్లనో ఏమో వాళ్ల శరీరాల్లో సౌకుమార్యం కాక ధృఢత్వం కన్పించింది. ఒకరినొకరు ముద్దుగా తిట్టుకుంటూ కవ్వించుకుంటూ, లాలించుకుంటూ మన్మథతాపంతో రేగిపోతూ అల్లుకుపోతున్నారు. ఆ పిల్ల చెమటలు కక్కుతూ, రేగిపోయిన జుత్తుతో మొగుడితో తియ్యని సయ్యాటలాడ్డం నాకు స్పష్టంగా కనిపించింది. ఇక అప్పటినుండీ ఇంజనీరింగ్ పూర్తయ్యేవరకూ వాళ్లని రహస్యంగా గమనించడమే దినచర్య. అది తప్పని తెలిసినా, నా మనసు నా మాట వినేదికాదు. బహుశా ఆడదాన్ని అలా చూస్తేనే ఆనందం అని నాకు తెలీకుండా నా మనసులో రిజిస్టర్ యిపోయి వుంటుంది. అందుకే రతీదేవిలా నువ్వు అలంకరించుకున్నా నాకు రాని మూడ్ ఈరోజు వచ్చింది" వల్లరిని మరింత దగ్గరగా హత్తుకుంటూ అన్నాడు ప్రణయ్.

"రక్షించారు! అందమైన ఆకారం తప్ప అసలు విషయం లేదేమో అని తెగ భయపడ్డాను" నవ్వేసింది వల్లరి.

"అప్పుడే ఏమయింది? నీకింకా అర్థం కావాలంటే..." ప్రణయవల్లరికి మళ్లీ తెరలేస్తోంది.

కొత్త ఉగాది ఆ జంట వున్న గదిలోకి అప్పుడప్పుడే మారి చిగుళ్లకి, గండు కోయిలని వెంటేసుకుని ప్రవేశిస్తోంది.

☆